క్లుప్తంగా

ప్రజలకు అవగాహన కల్పించాలి



వైద్యులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ శశిప్రభ

చిలప్‌చెడ్(నర్సాపూర్): కంటి వెలుగు ప్రాధాన్యతపై వైద్య సిబ్బంది గ్రామాల్లో ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించాలని ఎంపీడీఓ శశిప్రభ అన్నారు. శుక్రవారం చండూర్ గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. గ్రామంలో కంటి సమస్యలతో బాధపడే వారు శిబిరంలో పరీక్షలు చేయించుకోవాలని సూ చించారు. కార్యక్రమంలో వైద్యురాలు శ్రీలక్ష్మి, కార్యదర్శి జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులు అన్ని రంగాల్లో రాణించాలి



మాట్లాడుతున్న షీ టీం ఎస్ఐ మల్లయ్య

టేక్మాల్(మెదక్): విద్యార్థినులు అన్ని రంగాల్లో రాణించాలని షీ టీమ్ ఎస్ఐ మల్లయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని దనూర ఉన్నత పాఠశాలలో షీ టీమ్, మానవ అక్రమ రవాణాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు సమాజంలో ఉన్నత స్థానంలో ఉండాలన్నారు. యువతులు, మహిళలు ఆకతాయిల నుంచి ఏదైన ప్రమాదానికి గురైతే వెంటనే డయల్ 100 లేదా షీ టీమ్ 6303923823 నంబర్‌కు ఫోన్ చేయాలని షీ టీమ్ సభ్యుడు నవీన్ కాంత్ సూచించారు.

పాఠశాలలో స్వయంపాలన



స్వయంపాలన దినోత్సవంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

నర్సాపూర్: నర్సాపూర్ జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. పాఠశాలలోని పదో తరగతికి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులను హెచ్ఎం విఠల్, ఉపాధ్యాయులు సుచరిత, సామ్య, లక్ష్మి, సునీత, తదితరులు అభినందించారు.

వైద్య శిబిరానికి స్పందన



రోగులను పరిశీలిస్తున్న వైద్యులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మల్లారెడ్డి నారాయణ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో మండలంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. సోమక్కపేట్‌లో సర్పంచ్ స్రవంతి సమక్షంలో డాక్టర్ తేజ గ్రామస్తులకు బీపీ, మధుమేహ పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. అవసరమైన వారిని ఆస్పత్రికి రెఫర్ చేశామని, వైద్యంతో పాటు, రవాణా సౌకర్యం, భోజనం ఉచితంగా అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైద్యుడు సుహన్స్, నర్సింగ్ సిబ్బంది దేవిక, లల్లీ, తదితరులు పాల్గొన్నారు.

నేడు టేక్మాల్‌కు ఎమ్మెల్యే రాక

టేక్మాల్(మెదక్): టేక్మాల్ – సంగారెడ్డి నూతన ఆర్టీసీ బస్సు ప్రారంభోత్సవానికి శనివారం శాసనసభ్యుడు క్రాంతి కిరణ్ రానున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరప్ప, సర్పంచ్ నాయికోటి సుప్రజాభాస్కర్ శుక్రవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. కార్యక్రమ అనంతరం మండలంలోని ఎలకుర్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. కార్యక్రమానికి మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ ప్రెసిడెంట్లు, నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

అనుమతి లేకుండా కల్లు దుకాణాలు

నర్సాపూర్ రూరల్: మండలంలోని బ్రాహ్మణపల్లిలో అనుమతి లేకుండా కల్లు దుకాణాలు నిర్వహిస్తున్నారని నూతన గౌడ సంఘం మండల అధ్యక్షుడు వల్దాస్ శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో 6టీ ఎఫ్‌టీటీ లైసెన్స్‌ల దుకాణాలు ఉండగా, నిబంధనలకు విరుద్ధంగా 15 కల్లు దుకాణాలు నడుపుతున్నారని అన్నారు. ఎక్సైజ్‌శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తెలిపారు. రహదారి పక్కన కల్లు విక్రయిస్తుండటంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ విషయంపై ఎక్సైజ్ సీఐ పద్మను వివరణగా కోరగా.. గతంలో ఒకరిపై కేసు నమోదు చేశామని తెలిపారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

ఎస్సీ కార్పొరేషన్ జిల్లా అధికారి విజయలక్ష్మి



కొత్తపేటలో కంటి వెలుగు పరీక్ష చేస్తున్న వైద్యుడు



బూరుగుపల్లిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి విజయలక్ష్మి

మెదక్ రూరల్: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ జిల్లా అధికారి, మండల ప్రత్యేకాధికారి విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం హవేళిఘనాపూర్ మండల పరిధిలోని తోగిట, బూరుగుపల్లి, పోచమ్మరాల్ గ్రామాల్లో కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. పరీక్షలు, వివరాలు, సిబ్బంది పనితీరును గమనించారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీరామ్, ఎంపీఓ ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శులు, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): మండలంలోని కసాన్‌పల్లిలో శుక్రవారం కంటివెలుగు క్యాంపును వైస్ ఎంపీపీ మున్నూర్ రాంచంద్రం ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామస్తులు కంటి వెలుగు క్యాంపును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సమ్మ, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలో కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ వికాస్, డాక్టర్ సారిక అన్నారు. శుక్రవారం పెద్దశంకరంపేట, కొత్తపేట గ్రామాల్లో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాలను సందర్శించారు. ప్రజలు శిబిరాలకు తరలివచ్చి కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అవసరమైన వారికి అద్దాలను అందజేయడంతో పాటు శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని గుర్తిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైద్యులు శ్రీహర్ష, సిబ్బంది సంపూర్ణ, నాగమణి, సంతోష, లలిత, సాయిలు, యాదయ్య, వెంకటేశం, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని రుద్రారం గ్రామంలో కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని చిన్నశంకరంపేట ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి సింధు పరిశీలించారు. శుక్రవారం గ్రామంలోని కంటి వెలుగు కేంద్రంలో చేసిన పరీక్షల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రతీ ఒక్కరు కంటి వెలుగు వైద్య పరీక్షలకు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని సర్పంచ్ మంచాల లక్ష్మణ్‌కు సూచించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఏఎన్ఎం రాజ్యలక్ష్మి, ఉపసర్పంచ్ ప్రసాద్, కార్యదర్శి అనురాధ పాల్గొన్నారు.

ఉర్సులో ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి



గంధం, పూలు సమర్పిస్తున్న దేవేందర్‌రెడ్డి

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని అంబాజీపేట గ్రామంలో జరిగిన ఉర్సు ఉత్సవాలలో ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి హాజరై గంధం, పూలను దర్గాకు సమర్పించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దర్గా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. దర్గా అభివృద్ధికి మంజూరైన రూ.4.5 లక్షల మెదక్ ఎమ్మెల్యే నిధుల పత్రాన్ని నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, ఆర్ఎస్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అంజిరెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు సాన సత్యనారాయణ, ఏమ వెంకటేశం, పడాల శ్రీనివాస్, భాగారెడ్డి, ఏమ చంద్రం, ఉపసర్పంచ్ మమత నవీన్‌గౌడ్, వార్డు సభ్యులు లక్ష్మణ్ ఉన్నారు.

మోడల్ స్కూల్ అడ్మిషన్లపై ప్రచారం

పెద్దశంకరంపేట(మెదక్): పెద్దశంకరంపేట మోడల్ స్కూల్ 6వ తరగతిలో ప్రవేశం గురించి ఉపాధ్యాయులు ఆయా గ్రామాల్లోని పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రవేశ పరీక్ష ద్వారా 6వ తరగతిలో ఇంగ్లిష్ మీడియంలో చేరవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ శ్రీనివాస్, లక్ష్మణమూర్తి, పార్థసారథి ఉన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్

చిన్నశంకరంపేట(మెదక్): బీజేపీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త అంకితభావంతో కృషి చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్ అన్నారు. శుక్రవారం చిన్నశంకరంపేట మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు పట్లోరి పోగులరాజు అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. బూత్‌స్థాయిలో క్రియాశీలంగా ఉంటూ ప్రజలతో కలిసి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నియోజవర్గ కన్వీనర్ ఎక్కలదేవి మధు, బీజేపీ కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సురేష్‌గౌడ, అశోక్, చంద్రశేఖర్, బీజేపీ మండల నాయకులు దశరథం, నరేందర్‌రెడ్డి, రాజు యాదవ్, బుర్క దాసు, కిసాన్‌మోర్చ మండల అధ్యక్షులు సయ్యద్, మహేష్, నరేష్‌నాయక్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

బహుజనుల అధికారం కోసమే పోరాటం

బీఎస్పీ మండల అధ్యక్షుడు బక్కసిద్ధు

టేక్మాల్(మెదక్): బహుజనుల అధికారం కోసమే బీఎస్పీ పోరాటం చేస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బక్కసిద్ధు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన టేక్మాల్‌లో పార్టీ రాష్ట్ర అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ కోటి సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. కార్యక్రమంలో అందోల్ నియోజకవర్గం అధ్యక్షుడు పిప్పడిపల్లి మోహన్, జనరల్ సెక్రెటరీ ఈశ్వర్, సీనియర్ నాయకులు యాదయ్య, సాయిబాబు, శేఖర్, పాపయ్య, అనిల్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



సంతకాల సేకరణ చేపట్టిన బీఎస్పీ నాయకులు

వైభవంగా రామలింగేశ్వరస్వామి ఉత్సవాలు



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని గవ్వలపల్లి శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు. శుక్రవారం గణపతి హోమం, పుణ్యాహ వాచనం, స్వామివారికి 108 కలశాలతో అభిషేకం, రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం గణపతి, ఆంజనేయస్వామి విగ్రహాలకు యంత్ర ప్రతిష్ఠ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మంగాదేవి, ఆలయ కమిటీ సభ్యులు బాబురావు, ఏకే యాదవరావు, గంగా నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉపాధి పనులపై ప్రజాదర్బార్

తూప్రాన్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 13వ విడత సామాజిక తనిఖీ (ప్రజాదర్బార్) శనివారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ అరుంధతి పేర్కొన్నారు. ప్రజాదర్బార్‌లో 2019 డిసెంబర్ నుంచి 2022 మార్చి వరకు మండలంలోని ఆయా గ్రామాల్లో చేపట్టిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ బృందం సభ్యులు తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పనులకు సంబంధించి శనివారం 10 గంటలకు ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది హాజరుకావాలని సూచించారు.

అత్యవసర సేవలపై అవగాహన

పాపన్నపేట(మెదక్): అత్యవసర సేవలపై కుర్తివాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం సఖి కేంద్రం నిర్వాహకులు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. అత్యవసర సమయంలో టోల్‌ఫ్రీ నంబర్లకు ఫోన్ చేస్తే సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంజాగౌడ్, మహిళ శక్తి సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి నుంచి కల్యాణ ఉత్సవాలు



లక్ష్మీ నరసింహస్వామి ఆలయం

నర్సాపూర్ రూరల్: మండలంలోని లింగాపూర్ అటవీ ప్రాంతంలో గుట్టపై స్వయంభూగా వెలసిన శ్రీగండ భేరుండ లక్ష్మీనర్సింహస్వామి 69వ కల్యాణ ఉత్సవాలు ఈనెల 4ననుంచి ప్రారంభిస్తున్నట్లు భక్త మండలి, గ్రామ పెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శనివారం ఉదయం పల్లకీ సేవ, 5న కల్యాణం, మధ్యాహ్నం అన్న ప్రసాదం, 6న సోమవారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు, మధ్యాహ్నం గుమ్మడమ్మ వద్ద అగ్ని గుండాలు, సాయత్రం బండ్ల బోనాల ఊరేగింపు, రాత్రికి అంజమ్మ ఆట, 7న మంగళవారం పాచి బండ్ల ఊరేగింపు, ఒగ్గు కథ, 8న బుధవారం పల్లకీ సేవతోఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. ఐదు రోజుల పాటు ఉత్సవాలు జరుగుతాయని, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఆహ్వానం

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో నూనతంగా నిర్మించిన ఆలయంలో భగలాముఖి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠకు రావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. శుక్రవారం ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్, మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహకు ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ నెల 8, 9, 10 తేదీల్లో విగ్రహ ప్రతిష్ఠకు హాజరు కావాలని ఆహ్వానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పండితులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ, హైకోర్టు న్యాయవాది శివకుమార్‌గౌడ్, జెడ్పీటీసీ పబ్బ మహేష్‌గుప్తా, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్ తదితరులు ఉన్నారు.

రామాయంపేటలో విశ్వకర్మల ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న విశ్వకర్మలు

రామాయంపేట(మెదక్): కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ వికాస్ యోజన పథకం ప్రవేశపెట్టినందుకుగాను శుక్రవారం రామాయంపేటలో విశ్వకర్మ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ర్యాలీ నిర్వహించి ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సంఘం రామాయంపేట మండల అధ్యక్షుడు కొడపర్తి లక్ష్మణచారి, స్వర్ణకార సంఘం అధ్యక్షుడు ఎల్దీ లక్ష్మీనారాయణ, గౌరవ అధ్యక్షుడు సుంకోజ దామోదర్, మనుమయ సంఘం ఉపాధ్యక్షుడు కొడపర్తి నరేందర్, ఇతర ప్రతినిధులు వడ్ల వెంకటేశం, బాల్‌చంద్రం, ముకుందం, కమ్మరి యాదగిరి, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

వరి పరిశీలన

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలం వల్లూరులో సాగవుతున్న వరిపంటను శుక్రవారం సాయంత్రం మండల వ్యవసాయ అధికారి యాదగిరి సందర్శించారు. మొగిపురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను రైతులకు వివరించారు. ప్రాథమిక దశలోనే మొగి పురుగును గుర్తించి దాని నివారణకు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.

బ్యాంకు సేవలను ఉపయోగించుకోవాలి

డీసీసీబీ మేనేజర్ చంద్రశేఖర్

టేక్మాల్(మెదక్): ప్రజలు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం మండలంలోని తంప్లూర్ గ్రామంలో జిల్లా సహకార కేంద్రం బ్యాంక్ ఆధ్వర్యంలో బ్యాంక్ సేవలపై కళాజాత, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాబార్డు సౌజన్యంతో బ్యాంక్ సేవలపై కళాజాత నిర్వహించినట్లు తెలిపారు. తక్కువ వడ్డీకే మహిళలకు రుణాలు, గోల్డ్ లోన్‌లు, ఇంటిలోన్‌లు, మార్టిగేజ్ లోన్‌లు ఇస్తామన్నారు. బ్యాంక్ ద్వారా అధిక వడ్డీకి ఫిక్స్‌డ్ డిపాజిట్, ఫోన్‌పే, గూగుల్ పే ద్వారా సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ సంగయ్య, ఎంపీటీసీ భూమయ్య, బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.



తంప్లూర్‌లో అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

స్టోన్ క్రషర్‌పై చర్యలు తీసుకోవాలి



తహసీల్దార్‌కు ఫిర్యాదు పత్రం అందిస్తున్న సర్పంచ్

కౌల్చారం(నర్సాపూర్): మండలంలోని రాంపూర్ శివారులో పంచాయతీ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న స్టోన్ క్రషర్ యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ రాంరెడ్డి కోరాఉ. శుక్రవారం గ్రామస్తులతో కలిసి తహసీల్దార్ చంద్రశేఖర్‌రావును కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసైన్డ్ భూమిలో చేపట్టిన స్టోన్ క్రషర్‌తో పక్కనే 800 మీటర్ల దూరంలో ఉన్న ఇందిరా నగర్ కాలనీలోని ఇళ్లు పేలుళ్లకు ధాటికి దెబ్బతింటున్నాయని అన్నారు. క్రషర్ నుంచి వెలువడే దుమ్ము ధూళితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వ్యవసాయ బోర్లు సైతం పేలుళ్లకు కూలిపోయి నీరు రావడంలేదని అన్నారు. స్టోన్ క్రషర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.

స్కేటింగ్ యాత్రికుడికి స్వాగతం

నర్సాపూర్: స్కేటింగ్ అందరికీ అందుబాటులోకి రావాలని కేరళ రాష్ట్రం కాలికట్‌కు చెందిన మధు తెలిపాడు. కాలికట్ నుంచి లడాఖ్ వరకు చేపట్టిన యాత్రలో భాగంగా శుక్రవారం నర్సాపూర్‌కు చేరుకోగా, ఆయనకు నర్సాపూర్ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు పంబాల భిక్షపతి స్వాగతం పలికి, శాలువాతో సన్మానించారు. యాత్ర సఫలీకృతం కావాలని ఆకాంక్షించారు.



మధును సన్మానిస్తున్న దృశ్యం

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



మాట్లాడుతున్న కోఆర్డినేటర్ కవిత

మహిళా శక్తి కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ కవిత

కౌల్చారం(నర్సాపూర్): మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళా శక్తి కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ కవిత కోరారు. మండలంలోని రంగంపేట ఉన్నత పాఠశాలలో శుక్రవారం బేటీ పడావో, బేటీ బచావోపై అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల ఆర్థిక వృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉన్నత విద్య అభ్యసించి సమాజంలో అత్యున్నత స్థాయిని అధిరోహించాలని సూచించారు. మహిళల రక్షణకు ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్‌ను ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఖాజా అలీ, ఉపాధ్యాయులు రాజేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బంది లేకుండా చూడండి

చేగుంట(తూప్రాన్): భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని బీకొండాపూర్‌లో లక్ష్మీనర్సింహస్వామి జాతర ఉత్సవాలు ఈనెల 9 నుంచి నిర్వహించనున్నారు. ఈసందర్భంగా ఆలయాన్ని ఎంపీ సందర్శించి మాట్లాడారు. భక్తుల సౌకర్యం కోసం విద్యుత్‌శాఖ, మిషన్ భగీరథతో పాటు అధికారులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలనర్సు, నాయకులు రాజిరెడ్డి, బూరుగు శ్రీనివాస్‌తో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

నార్సింగిలో ఉచిత వైద్య శిబిరం



రోగులకు మందులు అందజేస్తున్న సర్పంచ్ అశోక్

రామాయంపేట(మెదక్): నార్సింగి మండల కేంద్రంలో హైదరాబాద్‌లోని బాచుపల్లిలో ఉన్న మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శుక్రవారం గ్రామ సర్పంచ్ అశోక్ శిబిరం ప్రారంభించారు. డాక్టర్ ప్రణీత్, డాక్టర్ రమణి శిబిరానికి వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. శస్త్రచికిత్స అవసరమైనవారికి ఆస్పత్రిలో ఉచితంగా నిర్వహిస్తామని శిబిరం మేనేజర్ ఆంజనేయులుగౌడ్ తెలిపారు. శస్త్రచికత్సలు అవసరమైన 20 మందిని హైదరాబాద్‌లోని ఆస్పత్రికి తరలిస్తామన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సత్యనారాయణ మణీశా, ప్రమీల, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను పేదలకు కేటాయించాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి బస్వరాజు

మెదక్ రూరల్: పెత్తందారుల కబ్జా కోరల్లో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని పేదల ఇళ్ల స్థలాల కోసం కేటాయించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బస్వరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం మెదక్ తహసీల్దార్ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ భూములు స్థలాలు లేని పేదలకు ఇవ్వకుండా పెత్తందారులకు వత్తాసు పలకడం సరైన విధానం కాదన్నారు. అసైన్డ్ భూములను ప్రభుత్వం అభివృద్ధి పేరుతో తీసుకుని ఎకరాకు 600 గజాలు ఇవ్వడం సరికాదన్నారు. భూమికి భూమి ఇవ్వాలని, లేకుంటే 2013 భూ సేకరణ చట్టం ప్రకారం మూడు రెట్లు రైతుకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.



వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి బస్వరాజు

ఘనంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ



ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠిస్తున్న దృశ్యం

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని రాజిపేటలో ఆంజనేయస్వామి, శివపంచాయతన దేవతా విగ్రహ ప్రతిష్ఠ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతీ స్వామి ఆధ్వర్యంలో పూజారులు బాపుశర్మ, రాజశేఖరశర్మ, రవితేజశర్మ పూజలు నిర్వహించగా, ధ్వజస్తంభ ప్రతిష్ఠను వైభవంగా జరిపారు. గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మూడు రోజులుగా గ్రామంలో భక్తి శ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానంలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమానికి మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సార రామాగౌడ్, ఎంపీటీసీ ప్రవీణ్‌కుమార్, నాయకులు కిషోర్‌గౌడ్, సర్పంచ్ లింగంగౌడ్, ఉపసర్పంచ్ మాధవి, డైరెక్టర్ మల్లేశం, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.